నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం 09
జూన్ 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

# కన్నీటి రోదన.... జలాశయ ఆవేదన



-శిథిలమైన గేట్ల రోప్ వ్యవస్థ
-పిచ్చి మొక్కలతో పరిసరాలు
-ప్రాజెక్టు గోడలకు బీటలు
-నీటి లీకేజీ తో వృధాగా జలాలు
-పనులు ప్రతిపాదనలకే పరిమితం
-వేధిస్తున్న నిధుల కొరత
-అధికారుల్లోనూ అదే నైరాస్యం



**అనంతసాగరం (మేజర్ న్యూస్)**లక్షలాది ఎకరాలను సస్యశ్యామలం చేస్తోంది. అంతర్ రాష్ట్ర బహుళ ప్రయోజనా కారిగా ఉంది. జిల్లాకే తలమానికంగా విరాజుల్లుతోంది. ఎన్నో ఉప్పెనలను తట్టుకుని నిలబడింది. అయితే ప్రభుత్వాల నిర్లక్ష్యం, గుత్తేదారుల ఇస్తారాజ్యం, అధికారుల అలసత్వం వెరసి జలాశయానికి శాపమై తుదకు శిథిల శల్యమై నన్ను పట్టించుకునే వారే లేరా అంటూ బేలగా ఎదురు తెన్నులు చూస్తూ కన్నీరోడుతున్న ప్రాజెక్టు వైనం.సోమశిల అనగానే పచ్చని కొండలు నడుమ నిర్మించబడ్డ ప్రాజెక్టు గుర్తొస్తుంది. 19 కోట్ల రూపాయల ప్రతిపాదన వ్యయంతో కేవలం 33 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించ ఉద్దేశించబడింది. పెన్నా డెల్టా ఆయకట్టు 2.7 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలన్న ప్రాథమిక లక్ష్యాన్ని విస్తృతం చేస్తూ 7.6 లక్షల ఎకరాల ఆయపెట్టుకు విస్తరించింది. ప్రస్తుతం 78.9 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం చేసే స్థాయికి సోమశిల జలాశయం చరిత్ర సృష్టించింది. ఈ పరిణామం ఒక్క సంవత్సరంలో జరిగింది కాదు ఎన్నో రెవిన్యూ, అటవీ, ఆటంకాలు అధికమించి మీ స్థాయికి చేరింది. జలాశయం పై ఆధారపడి ప్రత్యేక ఆయకట్టు విస్తరణ పెరుగుతుందే తప్ప తగ్గుతున్న పరిస్థితులు లేవు. ఇలా జిల్లా సాగు, త్రాగు నీటి అవసరాలకు భాండాగారిగా ఉన్న సోమశిల జలాశయం ప్రస్తుతం ప్రభుత్వ సరైన నిర్వహణ, ఆదరణ లేక దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటోంది.

**కాలం చెల్లిన రోప్ వ్యవస్థ.........**

జలాశయ్య క్రస్ట్ గేట్ల సంబంధించి కీలకమైన రోప్ వ్యవస్థ నాలుగు దశాబ్దాలు పైగా సేవలందించి నేడు శిథిలమై ఎప్పుడు తెగిపోతుందో తెలియని దుస్థితి ఏర్పడింది. 12 గేట్లకు సంబంధించి రోప్ లను మార్చాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. ఎందుకు సుమారు కోటి 50 లక్షల రూపాయలు నిధులు కావాల్సి ఉంది. ప్రాజెక్ట్ అధికారులు పలుమార్లు ప్రతిపాదనలు పంపి అనుమతి పొందిన నిధుల కేటాయింపు విషయంలో విఫలం చెందుతోంది. ప్రస్తుతం 11వ గేటు రోప్ ఎప్పుడు తెగ పడుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఎస్ ఎఫ్ సి కెనాల్ లోని ఉన్న మూడు స్లూయిస్ గేట్ల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. వాటిని పైకి లిఫ్ట్ చేసిన క్రిందికి పూర్తిగా దిగని పరిస్థితి ఉంది. గేట్ల మరమ్మతులు చేసేందుకు ప్రస్తుతం జలాశయంలో అట్ట అడుగున ఉన్న నీటి నిల్వ నేపథ్యంలో మంచి అనుకూల పరిస్థితులు ఉన్నాయి. అయితే ప్రభుత్వం, అధికారులు ఆ దిశగా గత కొన్నేళ్లుగా దృష్టి సారించడం లేదు. జలాశయంలో పూర్తి సామర్థ్యం వేర నీటి నిల్వ ఉండిన చాలా

మిగతా 2లో

## ఇక ప్రతి క్షణం ప్రజల కోసమే

**- నెల్లూరు సమగ్రాభివృద్ధి వ్యూహాత్మకంగా అడుగులు**
**- గోమతినగర్ క్యాంప్ ఆఫీస్‌లో టీడీపీ శ్రేణులతో సమీక్షించిన సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ**



**నెల్లూరు సిటీ (మేజర్‌న్యూస్)** 2024 సార్వత్రిక ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని అందించిన నెల్లూరు నగర నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేలా... ఇక ప్రతి క్షణం ప్రజల కోసమే క్షేత్రస్థాయి నుంచి పని చేయడం జరుగుతుందని నగర ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు గోమతినగర్ క్యాంపు కార్యాలయంలో ఆయన నగర ప్రెసిడెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నెల్లూరు నగర సమగ్రాభివృద్ధిపై వ్యూహాత్మకంగా అడుగులు వేసేందుకు టీడీపీ శ్రేణులతో డాక్టర్ పొంగూరు నారాయణ సుదీర్ఘంగా చర్చించారు. ప్రస్తుతం అస్తవ్యస్తంగా మారిన అభివృద్ధిని రానున్న కాలంలో ఓ కార్యచరణ ప్రకారం గాడిలో పెట్టేందుకు సమాలోచనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి,జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు రాజానాయుడు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, నగర అధ్యక్షులు మామిడాల మధుతో పాటు నగర నియోజకవర్గ పరిధిలోని అన్నీ డివిజన్ల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడ్డుచ్చేదెవరు......ఆపేదెవరు

-అక్రమ ఇసుక తో కాసులు కురిపిస్తాం
.జలదంకి లో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా.
-పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు.
-ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి.



**జలదంకి(మేజర్ న్యూస్ )**జలదంకి మండలంలో ప్రభుత్వ అనుమతి లేకుండా అటవీ భూములలో ఇసుక అక్రమ రవాణా ఫారెస్ట్ అధికారుల అండదండలతో పగలు రాత్రి అనే తేడా లేకుండా యథేచ్ఛగా కొనసాగుతోంది. ఫారెస్ట్ అధికారులు దృష్టి సారించకపోవడంతో అక్రమార్కులు తమదైన శైలిలో తమ అక్రమ దందాను కొనసాగిస్తున్నారు. దీనికి తోడు అధికారులకు ఆమ్యామ్యాలు అందుతుండడంతో వీరి వ్యాపారం మూడు టిప్పర్లు. ఆర్టు ట్రాక్టర్లుగా మారుతోంది. దీంతో ప్రభుత్వ ఆదాయానికి బారీ గండి పడుతోంది. ముఖ్యంగా జలదంకి మండల పరిధిలోని జమ్మలపాలెం, తాగేటివారిపాలెం, నెహ్రు నగర్, చామదల, కమ్మవారిపాలెం, చిన్నక్రాక, దాసరి అగ్రహారం, జలదంకి చిప్పలేరు ప్రాంతాల నుండికూడ యదేచ్ఛగా ఇసుక ను తరలిస్తున్నారు.
ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను డంపింగ్

మిగతా 2లో

## పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తా

**- జిల్లా ఎస్పీ హాఫీజ్**



**నెల్లూరు క్రైం (మేజర్ న్యూస్)**పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తానని జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ తెలిపారు. పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ వెల్ఫేర్ డే లోఅర్జీలను స్వయంగా స్వీకరించి, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని ఆయన ధర్మ భరోసా కల్పించారు. పారదర్శకతతో కోరుకున్న చోటుకే ఖాళీల ఆధారంగా స్థాన చలనం చేశారు. విధినిర్వహణలో బాధ్యతగా విధులు నిర్వహించాలని, అనధికారికంగా గైర్హాజరు అవుతూ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే సహించేది లేదని హెచ్చరించారు. డిపిఓ పరిపాలన విభాగ అధికారులకు ఆయా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు తగు ఆదేశాలు, సూచనలు ఇచ్చారు.అదేవిధంగా బదిలీలు, గ్రేడ్ ఇంక్రిమెంట్, బదిలీలు, సస్పెండ్ నుండి రిలీవ్, సర్వీసు సంబంధిత సమస్యలు, డిప్యుటేషన్, భద్రత, ఆరోగ్య భద్రత, హౌసింగ్ లోను, అనారోగ్యం కారణంగా బదలాయింపు సంబంధిత అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు అర్జీలు స్వీకరించారు.సిబ్బందికి , వారి కుటుంబ సభ్యులకు రావల్సిన ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించి, అపరిష్కృతంగా ఉన్న పనులను తక్షణమే పరిష్కారం నిమిత్తం, తగిన సూచనలు చేసి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిపివో సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## అడ్డుచ్చేదెవరు......ఆపేదెవరు

చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. పేదలు ఇళ్లు కట్టుకోవడానికి ఇసుక కోసం నానా ఇబ్బందులు పడుతుంటే అక్రమార్కులు కళ్ళ ముందే యదేచ్చగా ఇసుకను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండానే అధికారులకు మాముళ్లు అప్ప చెబుతూ తమ వ్యాపారాన్ని యథేచ్ఛగా కొనసాగిస్తు సొమ్ము చేసుకుంటున్నారని మండల ప్రజలు వాపోతున్నారు. మార్కెట్‌లో ట్రాక్టర్ ఇసుక ధర సుమారు 4 వేల రూపాయలు ఉండడంతో వీరి వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా జోరుగా సాగుతోంది. ఈ రవాణా అంతా నిశిత రాత్రుల్లో జరగడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుకుంటున్నారు.

### నీ మాట శాసనం నీ గెలుపు ఒక చరిత్ర అంటూ : జన సైనికులు



నెల్లూరు (మేజర్ న్యూస్) వైసీపీ వ్యతిరేక ఓట్లు చీలనివ్వం అని అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మాటను నిలబెట్టి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ అన్న గెలుపులో భాగంగా పనిచేసిన నెల్లూరు రూరల్ ఉప్పుటూరు గ్రామం జనసైనికులు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ని వారి కార్యాలయం లో కలిసి అభినందనలు తెలిపారు పిఠాపురం ఎమ్మెల్యే తమ్ముడి కి శుభాకాంక్షలు అని రాసి ఉన్న చిత్రపటాన్ని వారికి బహుకరించారు నెల్లూరు రూరల్ నుంచి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రజా కూటమి తరఫున గెలవడం ఆనందదాయకమని అదే విషయాన్ని మీడియా ముఖంగా ప్రస్తావిస్తూ ఒక్కో జనసైనికుడు 10 మంది కార్యకర్తలతో సమానం తెలపడం జన సైనికులు మీద ఆయనకు ఉన్న అభిమానాన్ని చాటి చెప్పడం గర్వంగా ఫీల్ అవుతున్నామని తెలిపారు ఉప్పుటూరు గ్రామ అభివృద్ధికి సంబంధించిన ఏ విషయం అయినా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ని అడిగి చేయించుకుంటామని ముచ్చటగా మూడోసారి గెలిచిన శ్రీధర్ అన్న నెల్లూరు రూరల్ లో తిరుగులేని నాయకుడిగా చేసుకుందామని తెలపడం జరిగింది కళ్యాణ ప్రభుత్వం లో మనము ఒక భాగమే జనసేన ఆశయాలను పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలని ప్రజల్లోకి తీసుకెళ్ళమని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వికాస్ శ్రీనివాసులు, పవన్, చైతన్య, జయకృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

### బీదా రవిచంద్రతో కోటంరెడ్డి ఆత్మీయ భేటీ



నెల్లూరు (మేజర్ న్యూస్)తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తో మర్యాదపూర్వకంగా భేటీ అయిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి . ఈ సందర్భంగా బీదా రవిచంద్ర కు పుష్పగుచ్చం అందజేసి ఆయనను శాలువా ఘనంగా సత్కరించారు. అనంతరం బీదా రవిచంద్ర నెల్లూరు రూరల్ నుంచి హ్యాట్రిక్ విజయం సాధించిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు

# కన్నీటి రోదన.... జలాశయ ఆవేదన


సందర్భంలో లక్షల రూపాయలు వెచ్చించి మరి గజ ఈతగాళ్లతో గేట్ల మధ్య లీకేజీని అరికట్టేందుకు ఆపసోపాలు పడేవారు. పనులకు అనుకూలత ఉన్న సమయాన్ని వినియోగించుకోకుండా ఇలాంటి చర్యలు అవసరమా అని ఆయా అధికారులను గతంలో వాదనలు జరిగేవి.

**గోడలకు బీటలు ఎటు చూసినా పిచ్చి మొక్కలు.......**

సాధారణంగా ఏ నిర్మాణాల కైనా వాటి మనుగడ కు కొంతకాలం మన్నిక ఉంటుంది. అయితే సోమశిల ప్రాజెక్టు వద్ద పలు అభివృద్ధి పనులు, పవర్ ప్లాంట్ నిర్మాణాలు నేపథ్యంలో నియంత్రణ బ్లాస్టింగ్ పనులు చేపట్టక హెచ్చుతాయి ప్రకంపనలను కలిగించిన సంఘటనలు జరిగి ఉన్నాయి. సోమశిల గ్రామ ప్రాంత నివాస గృహాలు అదురుతున్నాయని కొందరు గ్రామస్తులు బ్లాస్టింగ్ పనులను ఆపిన సందర్భాలు ఉన్నాయి. క్రమంలో ప్రాజెక్టు పియర్స్ గోడలు, ఇతర ప్రాంతాల్లో అంతకు ముందు ఉన్న సన్నని నిధులు క్రమంగా విస్తరించాయి అన్న అభిప్రాయం అప్పట్లో ఉద్యోగుల్లోనే వ్యక్తమైంది. డౌన్ స్ట్రీమ్ ప్రాంతంలో గత ఏడాది వరకు అభివృద్ధి పనుల్లో భాగంగా నిర్వహించిన బ్లాస్టింగ్ పనుల తీవ్రత రగడకు తీవ్ర విమర్శలకు తావిచ్చింది. ఇక దుర్భరంగా ఉన్న జలాశయ పరిశ్రమ ప్రాంతాలను గమనిస్తే ఎర్త్ డ్యాం ప్రాంతంలో, ప్రాజెక్ట్ పరిసరాలలో ఎక్కడ చూసినా పిచ్చి మొక్కలు, ముళ్లపోదలే దర్శనమిస్తున్నాయి. వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే పనుల నిర్వహణకు గత దశాబ్ద కాలంగా మ్యాన్ మజ్దూర్ సిబ్బంది కొరత వేధిస్తోంది. నిర్వహణలో భాగంగా వాస్తవంగా ఉండాల్సిన ఉద్యోగుల సంఖ్యలో కనీసం నాలుగవ వంతు కూడా సిబ్బంది లేకపోవడం ఈ దుస్థితికి కారణం అని అధికారులు అంటున్నారు.

**నీటి లీకేజీ తో జలాలు ఏటి పాలు......**

ఏ కాలంలోనూ నీటికి ఉన్న ప్రాధాన్యత మరి దేనికి ఉండదు అనడంలో సందేహం లేదు. ఇక కరువు కష్ట కాలంలో ప్రతి నీటి చుక్క అత్యంత విలువైనదిగా పరిగణిస్తారు. ప్రతి వర్షపు నీటిని ఒడిసిపట్టి రిజర్వాయర్లు, జలాశయాలు, చెరువుల్లో అతిభద్రంగా నిలువ చేసుకొని కష్టకాలంలో వాటిని



వాడుకునేందుకు సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులు కొనసాగుతున్న. అయితే సోమశిల ప్రాజెక్టు వద్ద నిత్యం నీటి లీకేజీ, సి పేజీ ఉంటూ విలువైన జలాలు ఏటి పాలు అయ్యేందుకు శాపంగా మారింది. ప్రస్తుతం జలాశయంలో నీటి నిల్వ 11 టీఎంసీలకు దిగజారిపోయి ఉన్నాయి. ఈ నేపథ్యంలో 11, 12 క్రస్ట్ గేట్ల దిగువల ఉన్న స్లు ఇస్ గుండా నిత్యం పదుల సంఖ్యలో లీకేజీ రూపంగా నీరు వృధాగా వెళ్ళిపోతుంది. నీటి లీకేజీలు అరికట్టేందుకు చిన్నపాటి మరమ్మతులు కూడా అధికారులు చేపట్టక పోవడమే ఇందుకు ప్రధాన కారణం అనడంలో సందేహం లేదు. ఈ వృధా వేసవికాలంలో జిల్లా వాసుల త్రాగునీటి ఇక్కట్లను మరింత జటిలం చేయనున్నది.

**అధికారుల్లో వీడని అలసత్వం......**

సోమశిల ప్రాజెక్టు అధికారులు జలాశయ సమగ్ర నిర్వహణ, వృధా నీటి నివారణ, ప్రభుత్వాలకు జిల్లా అధికారులకు క్షేత్రస్థాయి దుర్భర పరిస్థితులను నివేదించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అన్న ఆరోపణలు ఆది నుండి వస్తూనే ఉన్నాయి. ఇకనైనా ప్రభుత్వాలు జిల్లా అధికారులు సోమశిల ప్రాజెక్టు దయనీయ స్థితిపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా లేకపోలేదు.

# రామోజీ రావుకి టిడిపి శ్రేణులు ఘన నివాళి.



కలువాయి, (మేజర్ న్యూస్ ) జూన్ 8 : ఈనాడు గ్రూపు సంస్థల అధినేత, సినిమా నిర్మాత, ఆసియాలోనే అతి పెద్ద ఫిలిం సిటీ సృష్టికర్త రామోజీరావు చిత్రపటానికి మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో టిడిపి శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించి మౌనం పాటించారు.సాధారణ జీవితం నుంచి అసాధారణ జీవితానికి ఎదిగి ఎంతోమందికి ప్రేరణ స్ఫూర్తి అందించిన మహోన్నత వ్యక్తి అస్తమించటం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కే కాకుండా భారతదేశానికి తీరని లోటని టిడిపి మండలధ్యక్షులు గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు పేర్కొన్నారు. రామోజీరావు కుటుంబ సభ్యులకు అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ కార్యదర్శి గడ్డం కిషోర్ రెడ్డి, మండల మాజీ ఉపాధ్యక్షులు చల్లా శ్రీనివాసులు రెడ్డి (చిన బుజ్జిరెడ్డి ), నాయకులు రఘురామిరెడ్డి, మండల యూత్ నాయకులు చల్లా శివారెడ్డి,ఐటిడిపి మండలధ్యక్షులు ముక్కు సూర్య గౌడ్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహ,గంగవరపు చంద్రమౌళి,హరిబాబు,ముక్కు సురేష్, సుధీర్,షేక్ సంధాని భాషా మండలంలోని అన్ని గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డిని సన్మానించిన రూరల్ ఎమ్మెల్యే కోటం రెడ్డి





నెల్లూరు ( మేజర్ న్యూస్ )తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డిని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంకు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి రాగానే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆప్యాయంగా పలకరించి ఘన స్వాగతం పలికారుఇిఇరువురు నేతలు క్షేమ సమాచారాలను తెలుసుకున్న అనంతరం కాలేజీ రోజులను గుర్తు చేసుకున్నారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వరుసగా హ్యాట్రిక్ విజయాల సాధించడం పట్ల కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆనందోత్సవాలు వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు

# కోవూరు నియోజకవర్గం

## అధికారుల సహకారం మరువలేనిది



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:–** మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసియున్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మవార్ల వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బ్రహ్మోత్సవాలు విజయవంతనికి సహకరించిన జిల్లాస్థాయి, మండల స్థాయి, అధికారుల సహాయం మరువలేనిదని దేవస్థానం ఈవో వి. గిరి కృష్ణ అన్నారు. శనివారం దేవస్థానం కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందుకు కృషి చేసిన అధికారులకు, పోలీసు శాఖకు, దాతలకు, ఉభయకర్తలకు,ఆలయ సిబ్బందికి,జొన్నవాడ గ్రామ ప్రజలకు, ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. సమిష్ట కృషితో ఉత్సవాలు నిరాటకంగా జరిగాయన్నారు. ప్రతి ఒక్కరు తమకు అప్పగించిన పనికి న్యాయం చేశారని కొనియాడారు. భవిష్యత్తులో చేపట్టే ఆలయ అభివృద్ధి పనులకు సైతం ఇదే సహకారం అందించాలని కోరారు. అవినీతికి తావు లేకుండా ఆలయ అభివృద్ధికి కృషి చేయాలనికోరారు. దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించాలని ఈ సందర్భంగా ఈవో కోరారు.

## ఎమ్మెల్యే ని కలిసిన ఉద్యోగ సంఘ నాయకులు



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:–** ఉద్యోగ సంఘ నాయకులు శనివారం కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎపి యన్ జి జిఒయస్ అసోసియేషన్ నాయకులు ప్రశాంత్ రెడ్డి ని కలిసి అభినందనలు తెలిపారు. పుష్పగుచ్చం ఇచ్చి సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీతి నిజాయితీతో పాద దర్శకంగా నిబద్ధతతో ప్రజల కోసం పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో విజయ లక్ష్మి, కే పద్మ, బషీర్, రాధా లక్ష్మి, సరోజ, ఝాన్సీ, ఆఫీస్ సిబ్బంది, ఏ పి ఎన్ జి జి ఓ ఎస్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలకు పీ.హెచ్.పిలు అభినందనలు



**నెల్లూరు (మేజర్ న్యూస్)**ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొందిన నెల్లూరు రూరల్ టిడిపి ఎమ్మెల్యే గా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ని, కోవూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే గా గెలుపొందిన వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ని వారి నివాసములలో శనివారం, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య ఆధ్వర్యంలో వారిని కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీ.హెచ్.పి నాయకులు దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాదు, చిట్లూరి వీరయ్య, ఉప్పలపాటి రామదాసు పాల్గొన్నారు.

# వైసీపీ ఫ్లెక్సీలు, బోర్డులు ఏవి



### ... తీరు మారిన 22వ డివిజన్ వైసిపి కార్యాలయం

### ... గత రెండు రోజులుగా కార్యాలయం మూత

**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు రూరల్ నియోజకవర్గం 22వ డివిజన్ బీవీనగర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నేడు వార్తలకు కేంద్ర బిందువైంది. నిన్నటి వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోస్టర్లు ఫ్లెక్సీలు జగన్మోహన్ రెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డి బొమ్మలను ఘనంగా ఏర్పాటు చేసి ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఎప్పుడైతే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓడిపోయిందో ఆ రోజు నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోస్టర్లు , ఫ్లెక్సీలను వారికి వారే తొలగించుకున్నారు. అధికార పార్టీ నేతలు అనుచరులతో సందడిగా ఇటీవల వరకు ఉన్న 22వ డివిజన్ వైసిపి కార్యాలయం గత రెండు రోజులుగా కనీసం కార్యాలయం తీసేవారు కూడా లేకుండా కృషి పోస్టర్లు ఫ్లెక్సీలు పార్టీ అధినేతల బొమ్మలను తొలగించి కార్యాలయం మూసి వేసుకొని వెళ్ళిపోయారునెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అధికార పార్టీకి దూరంగా జరిగి అప్పటి ప్రతిపక్షం టిడిపిలో చేరిన తర్వాత ఇదే కార్యాలయంలో ఉన్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఫ్లెక్సీలను అప్పటి 22వ డివిజన్ కార్పొరేటర్ మూలే విజయభాస్కర్ రెడ్డి మీడియాకు ముందుగానే సమాచారం ఇచ్చి వారి సమక్షంలో చించివేసి వాటిని ప్రముఖంగా సోషల్ మీడియాలో ప్రచారం చేయించారు

అనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పై మాటలను పెంచి తొడగొట్టి తేల్చుకుందామంటూ సవాళ్లు కూడా చేశారు. అయితే అధికార పార్టీ సార్వత్రిక ఎన్నికల్లో భారీ విజయంతో గెలవడం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వరుసగా మూడోసారి గెలుపు పొందడంతో స్థానిక కార్పొరేటర్ మూల విజయ భాస్కర్ రెడ్డి తన కార్యాలయానికి తాళాలు వేసుకొని ఫ్లెక్సీలు, పోస్టల్ తొలగించి వెళ్లినట్లు ఇక్కడ స్థానికులు చెబుతున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ఓడితే కార్యాలయం పై ఉన్న జగన్మోహన్ రెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డి ఇతర వైసిపి పోస్టర్లను వారికి వారే తొలగించుకున్నారు. అధికారం ఉంటే ఎగిరెగిరి పడటం అధికారంలో లేకపోవడంతో పలాయనం చిత్తగించడం అంటే ఈ ఘటన చూస్తేనే తెలుస్తుంది...

# 10తో పరేషాన్...!

**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్ :–** మార్కెట్లో పది రూపాయల నోటు చలామణి తగ్గింది.వ్యాపారులు, కొనుగోలుదారులు ఇబ్బంది పడుతున్నారు. దశాబ్దాల క్రితం సాధారణ కొనుగోలుకు 5,10,20,25,50 పైసల నాణేలు చలామణిలో ఉండేవి. కాలక్రమేన అవి కనుమరుగై రూపాయి ప్రామాణికంగా చలామణిలోకి వచ్చింది. క్రమంగా ధరల పెరుగుదల కారణంగా 1,2,5 ల నాణేలు ఉన్న కొంతకాలంగా ఐదు రూపాయలు, పది రూపాయలు ప్రామాణికంగా నడుస్తుంది. వ్యాపారులు ఏదైనా వస్తువు విలువ చెప్పేటప్పుడు ఐదు రూపాయలకు రెండు, పది రూపాయలకు మూడు అని చెబుతున్నారు. దీంతో కిరాణా, ఫ్యాన్సీ, కూరగాయలు ఇతర అన్ని సాధారణ వ్యాపారాలలో పది రూపాయల ప్రాధాన్యం పెరిగింది. ప్రస్తుతం పది రూపాయల నోటు విపనిలో అందుబాటులో లేక వ్యాపారులు, ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.

**పెరిగిన ఆన్లైన్ చెల్లింపులు :–**

కరోనా తరువాత డిజిటల్ చెల్లింపులు పెరిగాయి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహిస్తున్నాయి. దీంతో అన్ని వర్గాల ప్రజలు ఆన్లైన్ చెల్లింపులకు అలవాటు పడిపోయారు. ఏ దుకాణానికి వెళ్లిన, ఏ వస్తువు కొనాలన్నా డిజిటల్ చెల్లింపులు పనిచేస్తున్నాయా, అనే పరిస్థితి నెలకొంది. చిన్నపాటి చెల్లింపులకు ఫోన్ పే, గూగుల్ పే వంటివి ప్రత్యేకంగా వ్యాలెట్ రూపంలో సులభతర చెల్లింపులు అనుమతిస్తున్నాయి. వీధి వ్యాపారులు, చిన్న దుకాణాల్లో సైతం డిజిటల్ చెల్లింపులు పెరిగిపోయాయి. దీంతో ఐదు రూపాయలకు, పది రూపాయలకు లావాదేవీలకు కూడా వినియోగదారులకు నోట్లు ఇవ్వడం లేదు. క్రమంగా పది రూపాయల నోటు బదలాయింపులకు జరగకపోవడం వల్ల వ్యాపారులు, వినియోగదారుల వద్ద అందుబాటులో లేకుండా పోయింది. విపణిలో ప్రస్తుతం చిరిగిన పది రూపాయల నోట్లు దర్శనమిస్తుండడం గమనార్హం.

**ఎక్కడ జరిగిందో?**

పది రూపాయలు మార్కెట్లో చలామణి తగ్గడంలో అసలు సమస్య ఎక్కడ ఉత్పన్నమైందో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. వ్యాపారులు సైతం ఈ పరిస్థితిపై ఓ అంచనాకు రాలేకపోతున్నారు. ఎవరైనా వినియోగదారుడు చిరు వ్యాపారుల వద్ద ఏదైనా వస్తువు కొనుగోలు చేసేటప్పుడు 100 రూపాయలు నోటు ఇస్తే వ్యాపారులు తిరిగి ఇవ్వాల్సిన చిల్లరకు నానా అవస్థలు పడుతున్నారు . ఒక రూపాయి, రెండు రూపాయల చెల్లింపులకు బదులు చాక్లెట్లు, బిస్కెట్లు వంటివి ఇచ్చేవారు. కానీ పది రూపాయలకు ఏమి ఇవ్వాలని వ్యాపారులు




ఆలోచనలో పడ్డారు. ఇస్తే వినియోగదారుడు ఎలా స్పందిస్తారనే ఆందోళన వారిలో ఉంది. భారీ మొత్తాల చెల్లింపుల విషయంలో పరిస్థితి భిన్నంగా ఉంది. పెద్ద మొత్తంలో లావాదేవీలకు డిజిటల్ చెల్లింపులు జరిగితే వినియోగదారులు, వ్యాపారులు పన్నుల పరిధిలోకి వస్తామని ఆందోళన చెందుతున్నడటమే ఈ పరిస్థితికి కారణం. చిన్న మొత్తాల చెల్లింపుల కారణంగా కొన్నిసార్లు యూపీఐ సర్వర్ లపై భారం పడి పనిచేయని పరిస్థితి నెలకొంటుందని వ్యాపారులు చెబుతున్నారు. ఒక టీ తాగితే పది రూపాయలు అవుతుంది. 50 రూపాయలు గాని, 100 రూపాయలు గాని అతనికి ఇస్తే చిల్లర లేదు అంటున్నాడే తప్ప మా దగ్గర సరిపడే చిల్లర ఉంది అనడం లేదని ప్రజలు అంటున్నారు. చిన్న చిన్న వస్తువులు కొనాలంటే కచ్చితంగా పది రూపాయల నోట్లు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో పది రూపాయలు బిల్లలు చెల్లేవి. కానీ ఎక్కడైనా గాని పది రూపాయల నాణేలు పది రూపాయల నాణ్యం చల్లదని దుకాణాల్లో యజమానులు అంటున్నారు. పది రూపాయల నాణ్యం ఆర్బిఐ వాళ్లు ముద్రించేదే కదా ఇతర రాష్ట్రాల్లో చెల్లుతూ ఉంటే మన ఆంధ్రప్రదేశ్లో ఎందుకు చెల్లలేదని ప్రజలు అంటున్నారు. పది రూపాయల బిల్లలు చెల్లుబాటులోకి వస్తే చాలామంది దగ్గర ఇండ్లలో పది రూపాయల నాణ్యాలు కచ్చితంగా ఉన్నాయి. పది రూపాయల నోట్ల కొరత తగ్గాలంటే పది రూపాయల నాణ్యాలు చెల్లుబాటులోకి తీసుకొని రావాలని ప్రజలు కోరుతున్నారు. పది రూపాయల నాణ్యాలు చేల్లవు అనే దుకాణ యజమానులపై కేసు నమోదు చేస్తే తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పది రూపాయల నాణ్యాలను తీసుకుంటారని ప్రజలు అంటున్నారు. అలా తీసుకొని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటే నాణ్యాలు ఇళ్లల్లో ఉండేవి బయటకు వస్తాయని పది రూపాయల నోట్లు రాకుండా కూడా ఈ పది రూపాయల నాణేలతో సరిపెట్టుకోవచ్చని ప్రజలు అంటున్నారు. ఏది ఏమైనా మొత్తం మీద పది రూపాయల కొరత ఏర్పడిందని చెప్పవచ్చు.

# పదవ తరగతి రజక విద్యార్థులకు అభినందన సభ

### విద్యార్థులకు నగదు ప్రోత్సాహక

### బహుమతులు అందజేత

**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్)** జిల్లాస్థాయిలో పదవ తరగతి రజక విద్యార్థులకు ప్రోత్సాహక నగదుతో పాటు అభినందన సభను ఏర్పాటు చేశారు శనివారం నెల్లూరు నగరంలోని రోటరీ ఆడిటోరియం నందు సంత్ గాడ్గే బాబా అభ్యుదయ వేదిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా సభ అధ్యక్షులుగా కోవూరు వెంకటేశ్వర్లు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గంజం రాఘవేంద్ర పి రాధాకృష్ణ చెలగపాటి నరసింహమూర్తి రామాంజనేయులు దాచేపల్లి ఆదిశేష మద్దూరుపాడు రమణయ్య కొల్లూరు వెంకట కృష్ణయ్య గుంపర్లపాటి కామయ్య సిహెచ్ గురవయ్య ఏటూరు శ్రీనివాసులు పాతపాటి వెంకటసుబ్బయ్య పొట్టూరు రమేష్ తిరుపాలు తదితరులు పాల్గొని ప్రసంగించారు ఈ కార్యక్రమంలో అభ్యుదయ వేదిక ప్రధాన కార్యదర్శి



ఎలమందల రమణయ్య కార్యవర్గ సభ్యులు మాధవ్ రాధాకృష్ణ బుజ్జయ్య రమేష్ నరసింహులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# డ్రైన్లు లేక అవస్తలు... పనులు ప్రతిపాదనలకే పరిమితం

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలంలోని పలు పంచాయతీలో సరైన మురుగు కాలువల వ్యవస్థ ఏర్పాటు లేదు. మండలంలోని వేంగంపల్లి, కమ్మవారి పల్లి, ముస్తాపురం, గోవిందం పల్లి పాతాళపల్లి తదితర గ్రామాల్లో అసలు మురికినీటి పారుదల వ్యవస్థ లేదు. ఈ నేపథ్యంలో గృహాల్లో నుంచి వస్తున్న మురుగు రహదారుల పైకి చేరుతోంది. చిన్నపాటి వర్షంతో వరద నీరు, మురుగు కలిసి తీవ్ర దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. మండల కేంద్రమైన అనంతసాగరంలో పరిస్థితి దీనికి విరుద్ధంగా ఉంటుంది. కాలం చెల్లిన మురుగు కాలువల వ్యవస్థ ఉన్నప్పటికీ చెత్తాచెదారం ఇతర వ్యర్థాలతో అవి నిండి ఉన్నాయి. గతంలో మేకపాటి విక్రమ్ రెడ్డి కోటి పది లక్షల రూపాయల ప్రతిపాదనలతో అనంతసాగరంలో మెరుగైన మురుగు కాలువల నిర్మాణానికి ప్రభుత్వానికి నివేదించారు. అయితే నిధులు రాక పనులు ప్రతిపాదనకే కాగితాలకే పరిమితం కావడం జరిగింది. ఇదిలా ఉంటే వివిధ దుకాణాల నుంచి చెత్తాచెదారాన్ని, చికెన్ స్టాల్స్ నుంచి వ్యర్థాలను ప్రధాన రహదారులపై పోస్తున్నారు. క్రమంలో అవి కుళ్ళి దుర్వాసన కొడుతూ వాహనదారులకు, పాదచారులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. ఇకనైనా మండలంలో పంచాయతీల వారీగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఇష్టారాజ్య వ్యర్థాల ప్రోగులపై చర్యలు తీసుకోవాలని సర్వత్ర కోరుతున్నారు.

## మర్రిపాడులో అంధకారం

## ఇబ్బందులు పడ్డ ప్రజలు

**మర్రిపాడు మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మర్రిపాడులో శుక్రవారం రాత్రి నుంచి ఉదయం వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. రాత్రి 11 గంటల సమయం నుండి గాలి, వాన రావడంతో సరఫరా నిలిచిపోయింది. దీంతో నివాసాల్లో ప్రజలు నిద్ర వస్తలేక అల్లాడిపోయారు. విద్యుత్తు లైన్లు సక్రమంగా లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తిందని పలువురు ఆరోపిస్తున్నారు. విద్యుత్తు లైన్లో వెంట కంప చెట్లు ఎక్కువగా తాగుతుండడంతో గాలివాన వచ్చిన ప్రతిసారి సరఫరా నిలిచిపోతుంది. వీటిని మరమ్మతులు చేయడంలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆ విద్యుత్తు లైన్ల వద్ద మరమ్మత్తులు చేసి సరఫరా నిలిచిపోకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు. దీంతోపాటుగా మండలంలోని పలు గ్రామాల్లో కూడా అంధకారం నెలకొని ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మండల కేంద్రంలో లోవోల్టేజ్ సమస్య ఎక్కువగా ఉంది. సాధారణంగా ఉన్న రోజుల్లోనే పలుమార్లు విద్యుత్ అంతరాయం జరుగుతోంది. ఈ సమస్యను కూడా విద్యుత్ అధికారులు గుర్తించి పరిగణలోకి తీసుకొని చర్యలు తీసుకోవాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

## డీసీపల్లిలో

## పొగాకు ధరలు

**మర్రిపాడు మేజర్ న్యూస్**: జిల్లాలోని మర్రిపాడు మండలం డీసీపల్లి పొగాకు వేలం కేంద్రానికి రైతులు శనివారం రైతులు 750 పొగాకు బేళ్లను తీసుకురాగా వాటిలో 638 బేళ్ళను వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. వివిధ కారణాలవల్ల 83 బేళ్లు వెనుతిరిగినట్లు వేలం నిర్వహణ అధికారి రాజశేఖర్ తెలిపారు. వాటిలో నో సెల్ -34, నోబిడ్ -33, సిఆర్- 16గా పరిగణించబడ్డాయి. వేలంలో 24 కంపెనీల వ్యాపారస్తులు పాల్గొని 2,01,16,321 కోట్ల రూపాయలు హెచ్చించి 75,859 వేల కేజీల పొగాకును కొనుగోలు చేశారు. కిలో గరిష్ట పొగాకు ధర రూ. 331లు పలుకగా కనిష్ట పొగాకు ధర రూ. 204 లు పలికి సరాసరి మొత్తం మీద రూ. 265.18లుగా నమోదయింది.

### నారాయణ ను సన్మానించిన

### రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్

**నెల్లూరు రూరల్( మేజర్ న్యూస్)** నెల్లూరు సిటీ నియోజకవర్గ శాసనసభ్యునిగా ఎన్నికైన డాక్టర్ పొంగూరి నారాయణను ఏపీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఐ లక్ష్మీనారాయణ పి వెంకయ్యలు శనివారం నారాయణ క్యాంపు కార్యాలయంలో ఆత్మీయ సన్మానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కోశాధికారి సుబ్బరాయుడు అసోసియేట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



**నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మూడోసారి ఎమ్మెల్యేగా గెలవాలని మరియు మంత్రి ఆవాలని అదేవిధంగా మంచి ఆరోగ్యం ఇవ్వాలని ఆ పెంచలకోన శ్రీ పెనుశిల నరసింహస్వామి దేవస్థానం నందు ముక్కుకోవడం జరిగింది... ఆ స్వామి దయవల్ల రూరల్ ప్రజల సాకారంతో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మంచి మెజారిటీతో మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అదేవిధంగా మంత్రి కూడా అవుతారని నమ్ముతూ మొక్కుకున్న మొక్కును తీర్చడంకోసం ఈరోజు పెంచలకోన శ్రీ పెనుశిల నరసింహస్వామి దేవస్థానం నందు 33వ డివిజన్ కార్పొరేటర్ కరణం మంజుల హజరత్ నాయుడు కుటుంబ సమేతంగా వెళ్లి మొక్కును తీర్చుకోవడం జరిగింది.**

### ఘనంగా రాములవారి ఉత్సవం.



**చేజర్ల, మేజర్ న్యూస్:**మండల కేంద్రమైన చేజర్ల దక్షిణపు వీధి రామాలయం వద్ద వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి సీత, లక్ష్మణ, హనుమాన్ సమేత రాములవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గరుడ వాహనంపై రాములవారిని ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. ఆదివారం ఉదయం కళ్యాణోత్సవం, సాయంత్రం వసంతోత్సవం, సోమవారం ఉట్టి మహోత్సవంతో ప్రారంభమై సాయంత్రం అస్వాహనంపై పారువేట ఉత్సవాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

### రామోజీరావు మరణం పాత్రికేయ వ్యవస్థకు తీరని లోటు

### ఏ.పి.ఎం.పి.ఏ. జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి సురేష్



**చేజర్ల మేజర్ న్యూస్** ఈనాడు సంస్థల అధినేత పద్మ విభూషణ్ రామోజీరావు మరణం అత్యంత బాధాకరమని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి సురేష్ తెలిపారు.ఆయన మరణం పత్రిక రంగానికి తీరని లోటు అన్నారు. పార్టీ జీవితంలో ఆయన ఓ తిరుగులేని మైలురాయిగా ఎదిగారన్నారు.పాత్రికేయ వృత్తిలో అలుపెరుగని పోరాటం చేసి ఎన్నో సేవలు ప్రజలకు చేసి ప్రజలలో గుర్తింపును పొందిన ఆయన మరణం పాత్రికేయులను కలిసిందని తెలిపారు.తెలుగు జాతికి ఒక వెలుగు దిగిన నిరంకుశ పాలకులపై తన ఈనాడు పత్రిక ఈటీవీ ద్వారా ప్రజలను చైతన్య పరిచారని కొనియాడారు. ఆయన ఆత్మ జనం ఎక్కడున్నారు శాంతించాలని పాత్రికేయులు తరపున మరియు ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా కుటుంబ సభ్యులు తరపున తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు.



**తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర కలిసి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డి**

# ఆత్మకూరు నియోజకవర్గం

### “ఆనం”ను అభినందించిన కమీషనర్



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్** మాజీమంత్రి, ఆత్మకూరు నియోజకవర్గ నూతన శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డిని స్థానిక మున్సిపల్ కమీషనర్ షేక్ ఫజులుల్లా తదితరులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆత్మకూరునుండి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేసిన ఆనం రామనారాయణరెడ్డి ఘన విజయం సాధించిన విషయం తెల్సిందే. దాంతో మున్సిపల్ కమీషనర్ ఫజులుల్లా ఆనంను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పుష్పగుచ్ఛంలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఏఇలు జూపల్లి ప్రసాద్, వరలక్ష్మి, ఆర్ఐ సయ్యద్ ఖాసిమ్ తదితరులు పాల్గొన్నారు.

### . రామోజి మృతి పత్రికారంగానికి తీరనిలోటు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్**: ఈనాడు దినపత్రిక అధినేత, చీఫ్ఎడిటర్ చెరుకూరు రామోజీరావు మృతి పత్రికారంగానికి తీరనిలోటు అని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(ఏపియుడబ్ల్యుజె) నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షుడు సోమా వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. రామోజీరావు మృతికి ఆయన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. తెలుగుపత్రికారంగంలో దినపత్రికను వినూత్న,విభిన్న తరహాలో నిర్వహించిన ఘనత రామోజీరావుకే దక్కుతుందన్నారు. పత్రికారంగంలో నూతన ఒరవడిని సృష్టించి ఎందరెందో జర్నలిస్టులను తయారు చేశారని, తెలుగుసాహిత్య అభివృద్ధికి నిత్యం ఎనలేని కృషి చేశారని సోమా పేర్కొన్నారు. ఆయన మృతికి అశ్రునయనాలతో నివాళులర్పించిన వెంకటసుబ్బయ్య రామోజీరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. వేలాదిమంది జర్నలిస్టులను ఆయన తయారుచేసి వారు సమాజానికి సేవలందించే అవకాశం కల్పించారని, జర్నలిస్టులకు రామోజీరావు స్ఫూర్తిప్రదాత అని వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. రామోజీరావు మృతికి ఏపియుడబ్ల్యుజె కార్యవర్గసభ్యులు కూడా ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

### పొంగూరులో వైద్య పరీక్షలు





**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలంలోని పొంగూరు గ్రామంలో శనివారం 104 మెడికల్ క్యాంపు ద్వారా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారిణి శాంతివైద్య పరీక్షలు అనంతరం పలువుకి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి చూపించుకోవాలని ప్రజలకు తెలిపారు. గ్రామ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దీంతోపాటుగా దోమల నివారణ పై అవగాహన పెంచుకొని వ్యాధులకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గం

# అక్షరయోధుడు అస్తమయం...!

## రామోజీరావు జీవితం అందరికీ ఆదర్శనీయం..!

### తెలుగుదేశం మండల పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళి

**వింజమూరు మేజర్ న్యూస్** తెలుగు వెలుగు, తెలుగు జాతి ఆణిముత్యం, ఈనాడు గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు, చెరుకూరి రామోజీరావు పరమపదించడం బాధాకరమని టిడిపి మండల కమిటీ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.తెలుగు జర్నలిజాన్ని ఓ మలుపు తిప్పిన ఘనత రామోజీరావు గారికి దక్కుతుందన్నారు. ఎన్నో మరపురాని సినిమాలు నిర్మించి, రామోజీ ఫిలింసిటీ నిర్మించి సినిమా ఇండస్ట్రీకి ఎంతో సేవ చేశారు. జర్నలిజం, సాహిత్యం, విద్యలో ఆయన అందించిన సేవలకు గాను పద్మభూషన్, పద్మ విభూషణ్ అందుకున్నారు. రామోజీరావు ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, మండల టిడిపి నాయకత్వంలో ప్రగాఢ సంతాపం తెలియజేశారు. స్థానిక తెలుగుదేశ పార్టీ కార్యాలయంలో టీడీపీ మండల నాయకులు పద్మ విభూషణ్ స్వర్గీయ చెరుకూరి రామోజీరావు కి శనివారం సంతాపం తెలియజేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు



అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ కోడూరు నాగిరెడ్డి చల్లా శ్రీనివాసులు యారం కిష్టయ్య వనిపెంట సుబ్బారెడ్డి గురజాల వాసు నాయుడు గణపం సుదర్శన్ రెడ్డి పాములపాటి మాల్యాద్రి ఎమ్మెస్ నాయుడు ఆరి కొండ శ్రీనివాసులు చేబ్రోలు వసంతరావు గుద్దుగుంట శీను యాల్లాల బాలాజీ గున్నం శ్రీనివాస్ రెడ్డి హరిబాబు మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

## వంగిన స్తంభం పడితే ప్రమాదం



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు పంచాయతీ పరిధిలోని లెక్కల వారి పాలెం గ్రామం సమీపంలో ఎస్ ఎల్ ఎన్ లేఅవుట్ వద్ద విద్యుత్ స్తంభం పూర్తిగా రోడ్డుపైకి వంగిపోయింది ఆ స్తంభం పడిపోయినట్లయితే పొరపాటుగా అక్కడ వస్తున్న ప్రయాణికులు ఉంటే ఎంతో ప్రమాదం జరుగుతుంది నిత్యం గ్రామం నుండి వింజమూరుకు అనేకమంది బైకులపై ఇతర వాహనాలపై లేదా నడుచుకుంటూ వస్తూ ఉంటారు పొరపాటున దురదృష్టవశాత్తు ఎవరిపైనైనా స్తంభం పడినట్లయితే ఎంతో ప్రమాదం జరుగుతుంది కనుక ట్రాన్స్కో అధికారులు స్పందించి ఆ ప్రదేశాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరించి ప్రమాదం లేకుండా చేయాలని స్థానికులు మరియు పలువురు కోరుతున్నారు

## ముగిసిన శ్రీ వింధ్య పరమేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాలు



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు పట్టణానికి నైరుతి దిక్కున వెలసిన శ్రీ వింధ్య పరమేశ్వరి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగిశాయి ఈనెల 4వ తేదీ అంకురాకుండా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు మహాలక్ష్మి పార్వతి సరస్వతి దేవి అలంకారాలలో భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు చివరి రోజు శాంతి స్వరూపిణి శ్రీ వింధ్య పరమేశ్వరి అమ్మవారి అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు వింజమూరు భక్త బృందం మరియు గ్రామస్తులు ఉభయ దాతలుగా అమ్మవారి పూజా కార్యక్రమాలను జరిపించారు ఉభయ దాతలు అమ్మవారి పూజ సామాగ్రిని మంగళ వాయిద్యాలు మధ్య ఆలయానికి చేర్చారు భక్తులు సమర్పించిన పూజా సామాగ్రితో అమ్మవారికి దయాన్నే అభిషేక ప్రత్యేక పూజా కార్యక్రమాలను జరిపించారు శాంతి స్వరూపిణిగా అమ్మవారిని సర్వాంగ సుందరంగా సర్వాభరణ భూషితం చేసి సుగంధపుస్తమాలతో అలంకరించారు అమ్మవారిని పల్లకిపై అధిష్టింపజేసి ఆలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ జరిపించారు అమ్మవారిని మోసం ఎందుకు భక్తులు పోటీలు పడ్డారు మధ్యాహ్నం గొప్ప అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు సాయంత్రం అమ్మవారు సింహ వాహనంపై ఊరేగుతూ భక్తులకు ఆమె చల్లని చూపులు కరుణాకటాక్షములతో గ్రామోత్సవం జరిపించుకుంది భక్తులు ఆమెను కనులారా దర్శించి కాయ కర్పూరం చెల్లించి ముక్కులు తీర్చుకున్నారు తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటీ నిర్వాహకులు శ్రీ వింధ్య పరమేశ్వరి అమ్మవారి భక్త బృందం పర్యవేక్షించారు

# కాకర్ల అఖండ విజయం పై సంబరాలు..!



## నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్,..!

**వింజమూరు మేజర్ న్యూస్** ఉదయగిరి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకర్ల సురేష్ అఖండ విజయం సాధించడం పట్ల వింజమూరు పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీకి చెందిన నాయి బ్రాహ్మణులు సంబరాలు చేసుకున్నారు. వింజమూరు టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బాణాసంచాలు కాల్చి కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి, ఉదయగిరి ముద్దుబిడ్డ కాకర్ల సురేష్ అంటూ నినాదాలు చేశారు. జై తెలుగుదేశం జై జై జనసేన జై బిజెపి అంటూ కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేకపాటి అడ్డాలో పాగా వేసి వైసిపి ఉదయగిరి కంచుకోట ను బద్దలు కొట్టి కాకర్ల సురేష్ అఖండ విజయం సాధించారన్నారు. మొట్టమొదటిసారిగా సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసి ఇంతకుముందు ఉన్న రికార్డును బద్దలు చేశారన్నారు. గతంలో టిడిపి తరపున పోటీ చేసి గెలిచిన వారి కంటే అత్యధిక మెజార్టీ సాధించి ఉదయగిరి కోటను టిడిపి అడ్డగా మార్చారన్నారు. ఎన్ డి ఏ కూటమి ఆధ్వర్యంలో రాష్ట్రంలో నూట అరవై నాలుగు స్థానాలు సాధించి తిరుగులేని మెజారిటీ టిడిపి సాధించింది అన్నారు. రాక్షస పాలనను వధించి రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు చేసుకుంటున్నారు అన్నారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పై అపార నమ్మకంతో రాష్ట్ర ప్రజలు తీర్పునిచ్చారన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన కాకర్ల సురేష్ ఉదయగిరి ని అగ్రగామిగా నిలుపుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి వనిపెంట సుబ్బారెడ్డి జూపల్లి రాజారావు చల్లా మాల్యాద్రి కొండపల్లి వెంకటేశ్వర్లు నాయుడు గోదాల మధుసూదన్ రెడ్డి యల్లాల రమణారెడ్డి భోజనపు ఆనంద్ తాలూరి రమణయ్య తాలూరి మాధవ, వెంకటరత్నం కడియం పాటి శ్రీను తదితరులు ఉన్నారు.

# అక్షరయోధుడు కి ఘన నివాళి

## రామోజీరావు జీవితం అందరికీ ఆదర్శనీయం.

### ఉదయగిరి మండల తెలుగుదేశం మండల పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళి

**ఉదయగిరి మేజర్ న్యూస్.**తెలుగు వెలుగు, తెలుగు జాతి ఆణిముత్యం, ఈనాడు గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు, చెరుకూరి రామోజీరావు పరమపదించడం బాధాకరమని టిడిపి మండల కమిటీ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.తెలుగు జర్నలిజాన్ని ఓ మలుపు తిప్పిన ఘనత రామోజీరావు గారికి దక్కుతుందన్నారు. ఎన్నో మరపురాని సినిమాలు నిర్మించి, రామోజీ ఫిలింసిటీ నిర్మించి సినిమా ఇండస్ట్రీకి ఎంతో సేవ చేశారు. జర్నలిజం, సాహిత్యం, విద్యలో ఆయన అందించిన సేవలకు గాను పద్మభూషన్, పద్మ విభూషణ్ అందుకున్నారు. రామోజీరావు ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, మండల టిడిపి నాయకత్వంలో ప్రగాఢ సంతాపం తెలియజేశారు.ఉదయగిరి లోని తెలుగుదేశ పార్టీ కార్యాలయంలో టీడీపీ మండల నాయకులు పద్మ విభూషణ్ స్వర్గ్యశ్రీ చెరుకూరి రామోజీరావు



శనివారం సంతాపం తెలియజేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చింతబోయిన బయన్న యాదవ్ ,ఓబుల్ రెడ్డి,బొజ్జ నర్సింహులు, నల్లిపోగు రాజా నర్సింహులు, గడ్డం శ్రీనివాసులు, సంధాని,మాభాష,పెద్దవెంకటయ్య, మేస్త్రి వేంకటేశ్వర్లు,మట్ల రామయ్య, సుబ్బయ్య,నాగయ్య,సజిల్, హరీష్ యాదవ్,వేంకటేశ్వర్లు, కాంతరావు, ,బ్రహ్మ రెడ్డి,బాలకృష్ణ ,ఈశ్వర్, రామ్మోహన్, శివకృష్ణ, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

## స్నేహపూర్వకంగా మెలగాలి

**ఉదయగిరి మేజర్ న్యూస్.**సార్వత్రిక ఎన్నికలు ముగిసినందున ప్రజలు ఏలాంటి వివాదాలు పడకుండా ఒకరికొకరు స్నేహపూర్వకంగా మెలగాలని ఉదయగిరి సీఐ వేల్పుల గిరిబాబు, ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డిలు తెలిపారు. శనివారం స్థానిక పోలీస్టేషన్ ఆవరణలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల వరకే పార్టీలు ఉండాలని, అనంతరం కుటుంబంలా ఒకరికొకరు కలిసి ఉండాలన్నారు. ఎవరైనా అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొంటామన్నారు. ఇటీవల కార్డన్సర్చ్లో భాగంగా స్వాధీనం చేసుకొన్న వాహనాలకు యజమానులు



వాహన పత్రాలు చూపించి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కావలి నియోజకవర్గం

## జనసేన పార్టీ ఇంచార్జి అళహరి సుధాకర్ ను సన్మానించిన అభిమానులు.




**బోగోలు మేజర్ న్యూస్:**-బోగోలు మండలం ఉమామహేశ్వర పురం పంచాయితీ లోని జనసేన తెలుగుదేశం నాయకులు పవన్ కళ్యాణ్ అభిమానులు గట్టాల సుబ్బయ్య, యాలపల్లి శ్రీను, కావలి జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం కలిసి కావలి మరియు రాష్ట్రంలో ఎన్,డి,ఏ కూటమితో అత్యధిక మెజారిటీ తో గెలిచిన ప్రభుత్వము ఏర్పాటు చేయబోతున్న సందర్భంగా అళహరి సుధాకర్ ను పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించారు.

## రామోజీ రావు మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది- ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



**కావలి మేజర్ న్యూస్:**అక్షర శిల్పి, ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు మృతి తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. శనివారం కావలి టీడీపీ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాల వేసి ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామోజీరావు మృతి తెలుగు ప్రజలకు తీరని లోటని తెలిపారు. ఈనాడు దినపత్రికను స్థాపించి అతి తక్కువ సమయం లోనే పాఠకుల హృదయాలను ఆయన గెలుచుకున్నారని, దిన పత్రిక ద్వారా తెలుగు బాషాభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. బుల్లి తెర, చలన చిత్ర రంగంలోనూ అడుగుపెట్టి ఎంతో మంది కళాకారులకు అవకాశాలు కల్పించారని అన్నారు. ఆయన నిర్మించిన రామోజీ ఫిల్మ్ సిటీ ఒక అద్భుతమని కొనియాడారు. ఆయన మృతి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కావ్యాన్ని సత్కరించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ఇటీవల 224 సార్వత్రిక ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన కావలి ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ని వారి గృహంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రాఘవయ్య నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ పాల్గొన్నారు.

# రామోజీ రావు మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది.



**బోగోలు మేజర్ న్యూస్ :**-అక్షర శిల్పి, ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు మృతి దిగ్భ్రాంతికి గురి చేసిందని బోగోలు మండల టీడీపీ నాయకులు తెలిపారు . శనివారం బోగోలు టీడీపీ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాల వేసి, ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామోజీరావు మృతి తెలుగు ప్రజలకు తీరని లోటని తెలిపారు. ఈనాడు దినపత్రికను స్థాపించి అతి తక్కువ సమయం లోనే పాఠకుల హృదయాలను ఆయన గెలుచుకున్నారని, దిన పత్రిక ద్వారా తెలుగు బాషాభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. బుల్లి తెర, చలన చిత్ర రంగంలోనూ అడుగుపెట్టి ఎంతో మంది కళాకారులకు అవకాశాలు కల్పించారని అన్నారు. ఆయన నిర్మించిన రామోజీ ఫిల్మ్ సిటీ ఒక అద్భుతమని కొనియాడారు. ఆయన మృతి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బీదా రవిచంద్ర ను కలిసిన ఎమ్మెల్యే కావ్య.



**కావలిమేజర్ :న్యూస్** కావలి నియోజకవర్గం ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి శనివారం నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ అయిన బీదా రవిచంద్ర యాదవను మాగుంట లేఔట్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరంకొద్దీ నిమిషాలు జిల్లా రాజకీయాల గురించి చర్చించుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితుల గురించి క్షుణ్ణంగా ఒక అవగాహనకు వచ్చి కావలి నియోజకవర్గం అభివృద్ధి చేయాలో అనే ఆలోచనతో ఉన్నట్లు సమాచారం.

# రామోజీరావు జీవితం అందరికీ ఆదర్శనీయం

## టిడిపి మండల కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి



**జలదంకి,మేజర్ న్యూస్ :**-ఈనాడు గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు, చెరుకూరి రామోజీరావు జీవితం అందరికీ ఆదర్శమని టిడిపి కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి తెలిపారు. శనివారం జలదంకి లోని టిడిపి కార్యాలయంలో టిడిపి మండల కమిటీ సభ్యులు, కార్యకర్తలు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తెలుగు జర్నలిజాన్ని ఓ మలుపు తిప్పిన ఘనత రామోజీరావుకి దక్కుతుందన్నారు. తెలుగు పత్రికా రంగంలో బహుటు లేని మహారాజు అని అన్నారు. మీడియా సామ్రాజ్యాధినేత రామోజీరావు లేని లోటు పూడ్చులేనిది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో మరపురాని సినిమాలు నిర్మించి, రామోజీ ఫిలింసిటీ నిర్మించి సినిమా ఇండస్ట్రీకి ఎంతో సేవ చేశారు. జర్నలిజం, సాహిత్యం, విద్యలో ఆయన అందించిన సేవలకు గాను పద్మభూషన్, పద్మ విభూషణ్ అందుకున్నారు. రామోజీరావు ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, మండల టిడిపి నాయకత్వంలో ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అనంతరం టిడిపి కార్యాలయంలో అత్యధిక మెజార్టీతో కాకర్ల సురేష్ కు కావ్య కృష్ణారెడ్డి లకు అత్యధిక మద్దతు గెలుపొందినందుకుజలదంకి కార్యాలయంలో కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు వంటేరు జయచంద్రారెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, దగుమాటి మాల్యాద్రి రెడ్డి, చిత్తాబత్తిన మస్తాన్ రెడ్డి, కూరపాటి మాలకొండ రెడ్డి, దయాకర్ రెడ్డి, వింత సుబ్బారెడ్డి, మందపల్లి మాల్యాద్రి యాదవ్, పచ్చ పెంచలనాయుడు, కంచర్ల వినోద్ నాయుడు, మునగాల తిరుమలరెడ్డి, ఒంగోలు మాల్యాద్రి, జనసేన మండల అధ్యక్షులుతోట మురళి, జనసేన నాయకులు నిమ్మలపల్లి రామచంద్,ఏగురి రఘు, ఉప్పలపాటి సుధీర్, ము నగాల తిరుమలరెడ్డి, మారుబోయిన నారాయణ యాదవ్, వల్లెపు ఏడుకొండలు, స్వర్ణ కొండప్ప నాయుడు, ఇండ్ల సుధాకర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనాడు ఈటీవీ సంస్థల చైర్మన్ రామోజీరావుకు నివాళులు



**వరికుంటపాడు మేజర్ న్యూస్..**వరికుంటపాడు తెలుగుదేశం పార్టీలో కార్యాలయంలో శనివారం మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఈనాడు ఈటీవీ సంస్థల చైర్మన్ రామోజీరావు మృతికి తెదేపా నాయకులు పాల్గొని నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ సాధారణ జీవితం నుంచి అసాధారణ స్థాయికి ఎదిగిన రామోజీరావు జీవితం నేడు ఎందరికో ఆదర్శమని వక్తలు కొనియాడారు.ఎన్నో మరపురాని సినిమాలు నిర్మించి, రామోజీ ఫిలింసిటీ నిర్మించి సినిమా ఇండస్ట్రీకి ఎంతో సేవ చేశారని జర్నలిజం, సాహిత్యం, విద్యలో ఆయన అందించిన సేవలకు పద్మభూషన్, పద్మ విభూషణ్ బిరుదులు ప్రభుత్వం ఇచ్చి గౌరవించడం జరిగిందని పేర్కొన్నారు. ఆయన మృతి తెలుగు చిత్ర రంగానికే కాకుండా సాహిత్య రంగానికి కూడా తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ మండల చంద్ర కన్వీనర్ వెంకయ్య, తెలుగు యువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ,ఆంద్రా బాల గురవారెడ్డి, పోక మహేష్,సుంకర రాధాకృష్ణ,పొద మాధవరావు, వెంగళరావు,నాగేంద్ర, బొజ్జయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# సర్వేపల్లి నియోజకవర్గం

## నేడు టిడిపి కార్యాలయంలో రామోజీరావుకు నివాళులు

**పొదలకూరు మేజర్ న్యూస్..**పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నేడు అనగా ఆదివారం ఉదయం 10 గంటలకు ఈనాడు గ్రూపు సంస్థల అధినేత , పద్మవిభూషణ్ చెరుకూరి రామోజీరావుకు ఘనంగా నివాళులు అర్పించే కార్యక్రమం జరుగును అని మల్లికార్జున్ నాయుడు తెలిపారు. కావున టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని కోరడమైంది.

## సముద్ర తీర ప్రాంతం పరిశుభ్రంగా ఉండాలి.

## సి ఓ ఓ రాజన్ బాబు .



**ముత్తుకూరు, జూన్ 8 మేజర్ న్యూస్.** సముద్ర తీర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండి సముద్ర జీవుల రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని అదాని కృష్ణపట్నం పోర్టు సి ఓ ఓ రాజన్ బాబు అన్నారు. శనివారం అధాని కృష్ణపట్నం పోర్టులో ప్రపంచ మహా సముద్రాల దినోత్సవం సందర్భంగా అదాని కృష్ణపట్నం పోర్టు మెరైన్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసిన బీచ్ క్లీనింగ్ కార్యక్రమానికి ఆయన విచ్చేసి మాట్లాడారు. అదేవిధంగా బీచ్ క్లీనింగ్ చేపట్టారు. సముద్ర జలాలు శుభ్రంగా ఉన్నప్పుడే అందులోని జీవరాశుల మనగూడ ఉంటుందని దీంతో పర్యావరణం బాగుండడం తోపాటు మహాసముద్రులు విలువ భావితరాలకు తెలుస్తుందన్నారు. 2008 జూన్ 8న ఐక్యరాజ్యసమితి ప్రపంచ మహాసముద్రాలు దినోత్సవం అధికారికంగా గుర్తించిందన్నారు. ఈ సందర్భంగా కెప్టెన్ రజిత గార్గ్ మహాసముద్రాలు విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ సాహు, గణేష్ శర్మ, వెంకటేష్ భాస్కరన్, మృత్యుంజయ రామ్, జునీద్, వివిధ విభాగాలు హెచ్వోడీలు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పొదలకూరు ఎస్.ఐని మర్యాద పూర్వకంగా కలిసిన పీ.పీ.ఎన్ ప్రసాద్.



**పొదలకూరు మేజర్ న్యూస్..** పొదలకూరు సబ్ ఇన్స్పెక్టర్ డి.రామకృష్ణ ను, శ్రీ పోలేరమ్మ దేవస్థానం ఆలయ మాజీ చైర్మన్ పెళ్ళూరు.పెంచల ప్రసాద్ యాదవ్, తోడేరు గ్రామ టిడిపి నాయకుడు చప్పరం. పెంచలయ్య శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఎస్.ఐ డి.రామకృష్ణ ను శాలువా తో సత్కరించారు. మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలకు తావు లేకుండా ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో సీఐ రాంబాబు, ఎస్ఐ రామకృష్ణ పాత్ర ఎనలేనిది అన్నారు

## అక్షర సూరీడికి ఘన నివాళి

## రామోజీ రావు కీర్తి అజరామరం : నాగార్జున స్కూల్ కరస్పాండెంట్ : కె.సునీతా రెడ్డి



**పొదలకూరు మేజర్ న్యూస్..**దేశంలో యువతకు, భావితరాలకు రామోజీ రావు జీవితం స్ఫూర్తిగా నిలుస్తోందని నాగార్జున ఇంగ్లీషు మీడియం స్కూల్ కరస్పాండెంట్ కె.సునీతా రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్లో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు .ఈ సందర్భంగా సునీతా రెడ్డి మాట్లాడుతూ కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించి,పత్రిక, సాహిత్యం, వ్యాపార రంగాల్లో ఎన్నో వినూత్నఒరవడులు తీసుకొచ్చారన్నారు. జర్నలిజంలో విలువలను పెంచడంతో పాటు, ఉన్నత ప్రమాణాలను నిలబెట్టే ప్రముఖులకు ఇచ్చే బి.డి. గోయంకా రామోజీరావు అందుకున్నారన్నారు.జర్నలిజం, సాహిత్యం, విద్యలో ఆయన అందించిన సేవలకు గాను పద్మభూషణ్, పద్మ విభూషణ్ వరించాయని గుర్తుచేశారు. భౌతికంగా మనకు దూరమైనప్పటికీ రామోజీరావు ఆలోచనా విధానం,మార్గదర్శనం మనందరికీ ఆదర్శప్రాయమన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని.. కుటుంబసభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్కూల్ చీఫ్ అడ్వైజర్ సుబ్బారావు, ప్రిన్సిపాల్. లక్ష్మీ దుర్గా, డైరెక్టర్ చంద్రశేఖర్, అక
డమిక్ డీన్ కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ పాపయ్య ,ఏవో జీవీఆర్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అక్షర యోధుడు...... రామోజీరావు.

## నివాళులర్పించిన టిడిపి నాయకులు.



**ముత్తుకూరు జూన్ 8 (మేజర్ న్యూస్)** ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు అక్షర యోధుడని మండల తెలుగుదేశం పార్టీ కొనియాడింది. శనివారం ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించారు. మండల పార్టీ జనరల్ సెక్రెటరీ నీలం మల్లికార్జున యాదవ్, తెలుగు యువత అధ్యక్షుడు మునిరెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాసులు యాదవ్ , మత్స్యకార కమిటీ విభాగం నాయకులు అక్కయ్య గారి ఏడుకొండలు , వావిళ్ళ శివ, దుర్గారావు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. రామోజీరావు మృతి చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సినీ పరిశ్రమ రంగంతో పాటు మీడియా రంగంలో కూడా ఆయన ఎంతో పేరు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. రామోజీరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎన్డీఏ విజయోత్సవం సందర్భం గా నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం... పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు టోనీ బాబు




**నెల్లూరు రూరల్( మేజర్ న్యూస్)**జనసేన పార్టీ నాయకులు, ఆంధ్ర రాష్ట్ర పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం అధ్యక్షులు పోతురాజు టోనీబాబు ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ పిఠాపురం ఎమ్మెల్యేగా గెలిచిన శుభ సందర్భముగా నెల్లూరు నగరంలోని ఆత్మకూరు బస్టాండు వద్ద నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈరోజు నెల్లూరు నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద మా అన్న జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ పిఠాపురం నుండి ఎమ్మెల్యేగా గెలిచిన శుభ సందర్భంగా నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారుఇది ఒక చారిత్రాత్మక విజయం. జనసేన, బిజెపి, టిడిపి కూటమిని ప్రజలు దీవించి ఘన విజయం అందించారు... 175 స్థానాలకు గాను 164 స్థానాల్లోవిజయం సాధించడం జరిగినది.. అదే విధంగా వైసిపి ప్రభుత్వం జనసేన పార్టీ అధినేతను మానసికంగా ఇబ్బంది పెట్టడం,జనసేన నాయకులను,కార్యకర్తలను ఇబ్బంది పెట్టడం, ఎన్నో రకాలుగా దాడులు చేయటం. మా అధ్యక్షున్ని అనేక రకాలుగా హింసించారు. వ్యక్తిగత విమర్శలు చేశారు.ఈ రోజు కూటమిలో భాగంగా 100% స్ట్రైకరేట్ తో 21 స్థానాల్లో గెలిచాం. రెండు ఎంపీ స్థానాలు గెలిచాము.ఈ ఇవాళ రాష్ట్ర రాజకియాల్లో కాకుండా దేశరాజకీయాల్లో కూడా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చక్రం తిప్పుతున్నారు .%చీణూ% కుటమి కలపడానికి పవన్ కళ్యాణ్ చేసిన కృషి అభినందనియమని తెలియజేశారు.అంతేకాకుండా పవన్ కళ్యాణ్ ని ఉన్నతమైన పదవుల్లో చూడాలన్నది మా నాయకులకు,కార్యకర్తలకు చిరకాల కోరిక అని అన్నారు...వైసిపి మంత్రులు ఎమ్మెల్యేలు మా అన్నయ్యను తీవ్ర పదజాలంతో దూషించి నందుకుగాను తగిన మూల్యం చెల్లించక తప్పదని అన్నారు .పవన్ కళ్యాణ్ ను అత్యధిక మెజారిటి ఇచ్చిన పిఠాపురం ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..ం అట్టే విధంగా నెల్లూరు జిల్లాలో 10కి 10 స్థానాల్లో గెలిపించిన కుటమి నాయకులకు, కార్యకర్తలకు నెల్లురు జిల్లా ప్రజలకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా ఈనెల 9వ తేదీ రెడ్ క్రాస్ నందు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు....అదే విధంగా 10వ తేదీ ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నుండి స్టోన్ హౌస్ పేట ఆర్ఎస్ఆర్ స్కూల్ వరకు బైక్ ర్యాలి నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం మూడు నెలల క్రితం మొదలు పెట్టడం జరిగినది.. ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రతి జిల్లాలో పవన్ కళ్యాణ్ అభిమానులు జయప్రదం చేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.పై కార్యక్రమంలో పోతురాజు టోనీ బాబు, కాటూరి రాము, లాయర్ శ్రీనయ్య, సుబ్బు, లాయర్ ఝాన్సీ, శ్రీనివాసులు, మనోజ్, నాగేంద్ర, కాకి శివ, జన సైనికులు, వీర మహిళలు పవన్ కళ్యాణ్ అభిమానులు, టిడిపి బిజెపి శ్రేణులు, స్వచ్ఛంద సంస్థలు,తదితరులు పాల్గొన్నారు.









టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రామచంద్ర తో పలువురు అధికారులు పలువురు ప్రముఖుల భేటీ .. సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించడంతో రవిచంద్ర కు పలువురి అభినందనలు తెలిపారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా సిటీ ఎమ్మెల్యే నారాయణ

## - 3వ డివిజన్‌లో మృతి చెందిన బాబు కుటుంబానికి రూ.50 వేలు చెక్కు అందజేత



**నెల్లూరు సిటీ( మేజర్ న్యూస్)**నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్‌కు చెందిన టీడీపీ కార్యకర్త బాబు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని 3వ డివిజన్ ప్రెసిడెంట్ గోవర్ధన్, రమణలు సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఎమ్మెల్యే నారాయణ విచారం వ్యక్తం చేస్తూ, ఆ కుటుంబాన్ని అన్నీ విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మృతుడు బాబు భార్య రహమతున్నీసాకు ఆర్థిక సహాయం కింద రూ.50 వేల చెక్కును టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌లతో కలిసి నెల్లూరు గోమతినగర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ సిటీ నుంచి అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు తన కుటుంబసభ్యులతో కలిసి సంక్షేమనిధిని సమకూర్చడం జరిగిందన్నారు. ఆ సంక్షేమనిధి నుంచి టీడీపీ శ్రేణులను అన్నీ విధాలా ఆదుకోవడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరపు సుబ్బారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## యథేచ్ఛగా రోడ్డు మెటల్, మట్టి దందా నిర్వహిస్తున్న హైవే కాంట్రాక్టర్



### ట్రిప్పు మట్టి రూ 1500 లకు విక్రయం

**జలదంకి(మేజర్ న్యూస్ )**కావలి – ఉదయగిరి హైవే రోడ్డు విస్తరణ పనులలో భాగంగా రోడ్డుకు తోలాల్సిన గ్రావెల్, పాత రోడ్డు తవ్విన మెటల్ కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో యథేచ్ఛగా అక్రమ లేఔట్లకు ఏదేచిగా తోలుతూ తన దందా కొనసాగుతోంది. ఒక టిప్పర్ మట్టిని రూ 1500 చొప్పున బహిరంగంగా విక్రయిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఈ దందా బహిరంగంగా కొనసాగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. జలదంకి మండలంలోని జలదంకి జమ్మలపాలెం గ్రామంలో ఈ అక్రమ మట్టి దందా కొనసాగుతోంది. అండర్ గ్రౌండ్ పాసింగ్ బ్రిడ్జి లైనింగ్ కోసం కేటాయించిన రోడ్డు స్థలంలో చౌడు మట్టి ఉందని వెడల్పులో భారీ పోక్ లైన్ లతో మట్టిని తొలగిస్తున్నారు. ఆ మట్టిని ఒక్కో టిప్పర్ కి పోసి 1500 రూపాయలను వసూలు చేస్తున్నారు. అక్రమ లే అవుట్ దారులు ఈ మట్టిని కొనుగోలు చేసి వెంచర్ల తో పాటు, ఇళ్ళకు తోలుతున్నారు. నిబంధనల ప్రకారం ఈ మట్టిని ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించాల్సి ఉంటుంది. లేకుంటే మట్టి తొలగించే గ్రామాల్లో రోడ్లకు ఉచితంగా ఇవ్వాల్సి ఉంటుంది. అయితే కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో రూ.1500 రూపాయల చొప్పున టిప్పర్ మట్టిని విక్రయించి అందిన కాడికి దోచుకుంటున్నారు. రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించాల్సిన ప్రభుత్వ అధికారులు ఈ అక్రమ రవాణా గురించి కనీసం పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. గ్ర విక్రయిస్తున్నామని క్షేత్రస్థాయిలో ఉన్న గ్రీన్ ఫీల్డ్ సిబ్బంది చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు స్పందించి ఈ అక్రమ మట్టి విక్రయాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# కుటుంబ వ్యవస్థ ఇక నిలువబడదు.



### -త్వరలోనే కూలిపోతుందని అధ్యయనాలు చెపుతున్నాయి.

**నెల్లూరు (మేజర్ న్యూస్ )**అందుకు గల కారణాలు.....

1. అతి తెలివి/అన్నీ తెలుసు అనుకోవడం, గర్వము, డబ్బులు ఉన్నాయనే అహంకారం.
2. చిన్న తప్పులను కూడా భరించలేని అసహనం. ఓర్పు లేకపోవడం.
3. పిల్లలు, పెద్దలు కూర్చొని మనస్ఫూర్తిగా మాట్లాడుకోలేకపోవడం .
4. ఎక్కువ సమయం ి. వి , ఫోన్లు, ఇతర నెట్ ప్రోగ్రామ్ లలో మునిగిపోవడం. (ఎక్కడో ఉన్న సినిమా హీరో, హీరోయిన్లు ఏం తిన్నారో, ఏం చేస్తున్నారో చెప్పగలరు కానీ, ఇంట్లో అమ్మ నాన్న ఏం తిన్నారో వాళ్ళు ఏమి చేస్తున్నారో తెలియదు)
5. చిన్న విషయాలకు అలిగి, స్వంత వారితో కూడా దూరంగా ఉండటం.
6. ఎవరో ఒకరి నోటి దురుసుతనం, కోపం వల్ల కుటుంబం అంతా చెదిరిపోవడం.
7. ఆర్థిక విషయాలలో ఇంటి పెద్దల సలహా తీసుకోకపోవడం
8. భార్యాభర్తలు, తలితండ్రులు తరుచు గొడవలు పడుతుండడంతో పిల్లలు పెళ్లి అంటే భయం కలుగుతుంది. పెళ్లి వద్దనుకునే స్థితికి వచ్చేశారు.
9. మనిషికి మరో మనిషంటే గిట్టనితనం... పెత్తనం కోసం పోరాటం. ఒంటరితనం ఇష్టపడుతున్నారు.
10. మధ్యవర్తిత్వం నడిపేవారు లేరు. ఎవరిష్టానికి వారన్నారు. మంచి చెప్పినా నచ్చటం లేదు.
11. కుటుంబ నిర్వహణ అనేది గొప్ప కళ. అది తెలియక పోవడం మరో కారణం.
12. మానవ సంబంధాలు, సున్నితత్వం మరచిపోయి, మొరటు వ్యవహారం వచ్చేసింది. భార్యాభర్తలు కలిసి కుటుంబాన్ని నడపడం మర్చిపోయారు. “నేను”, “నేనే”, “ నేను చెపితే చేయాలి” అనే ధోరణి ప్రబలిపోయింది.
13. సోషల్ మీడియా లో జరిగిందే నిజం, ఇంట్లో జరిగేది ఒక డ్రామా అన్నట్లు ప్రవర్తిస్తున్నారు.
14. ఎవరైనా మరణిస్తే ఒక ఆకర్షణీయమైన మెసేజ్ పెట్టేసి చేతులు దులుపుకుంటున్నారు... ఇండ్లకు వెళ్లి పలకరించడం లేదు. మోయడానికి కూడా నలుగురు వచ్చే పరిస్థితి లేదు.
15. ప్రజలంతా ఎవరికి వారే అన్నట్లు, నిర్లిప్తంగా ఉండిపోతున్నారు... ప్రక్కనే గొడవలు అవుతున్నా చూస్తూ వెళుతున్నారు తప్ప, ఆపే ప్రయత్నం చేయని పరిస్థితి.

ఇదే పరిస్థితి కొనసాగితే, అతి త్వరలో కుటుంబ వ్యవస్థ కాదు, అసలు మానవ సంబంధాలు కూడా తెగిపోతాయి అనడం అతిశయోక్తి కాదేమో.